# వార్షిక ప్రణాళిక

**తరగతి: పదవ తరగతి**

**సబ్జెక్టు: సాంఘిక శాస్త్రం.**

**ఉపాధ్యాయుని పేరు: కొవ్వూరి సాయి వెంకట కృష్ణా రెడ్డి, జి.హెచ్.ఎం. జెడ్.పి.హెచ్.ఎస్., జగన్నాధగిరి, కాజులూరు మండలం, తూర్పు గోదావరి.**

**సంవత్సరంలో సాంఘిక శాస్త్రమునకు కేటాయించబడిన మొత్తం పీరియడ్లు: 155**

**సంవత్సర కాలంలో పిల్లలలో ఆశించే సామర్థ్యాలు:**

**విద్యా ప్రమాణాల వారీగా:**

## విషయ అవగాహన:

1. భారత దేశ ఉనికి, భౌగోళిక స్వరూపాలు, దీవులు, ఆదాయ భావనలు, మానవాభివృద్ధి భావనలు, ఆర్థిక వ్యవస్థలోని రంగాలు, ఉపాధి అవకాశాలు, వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాలు, శీతోష్ణస్థితి, వాతావరణాలను ప్రభావితం చేయు అంశాలు, భారత దేశంలో కాలాలు, రుతుపవనాలు, భారతదేశంలోని హిమాలయ, ద్వీపకల్ప నదులు, జనాభా, జన సాంద్రత, నివాస ప్రాంతాల వ్యవస్థీకరణ, పట్టణీకరణ సమస్యలు, ప్రజల వలస, ఉత్పత్తుల నిర్వహణ, రాజ్యాంగ నిర్మాణం, దేశ విభజన, విప్లవ కారణాలు, ప్రపంచ యుద్ధ కారణాలు, ప్రచ్ఛన్న యుద్ధాలు, సైనిక ఒప్పందాలు, మొదలైన వాటి గురించి వివరిస్తారు.
2. భారత దేశ భౌగోళిక స్వరూపాలు, నదులు, రుతుపవనాలు, హక్కులు, ఆర్థిక వ్యవస్థలోని రంగాలు, వలస తీరులను వర్గీకరిస్తారు.
3. అక్షాంశాలు రేఖాంశాలు, శీతోష్ణ స్థితి వాతావరణ స్థితి గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాల వలసలు, లోక్ అదాలత్ న్యాయ స్థానాలకు, మైరా పైబీ ఉద్యమాల మధ్య గల పోలికలు, తేడాలు చెబుతారు.

gurudeva.com_new

4. సామాజిక ఉద్యమాలలో సాధారణ ప్రజల పాత్ర, సామాజిక సమానత్వ, అసమానత్వాన్ని సూచించుట ప్రత్యేక నియోజక వర్గాల కేటాయింపు, దురహంకార పూరిత జాతీయవాదం, సామ్రాజ్య వాదం, మిలిటరీ వాదం మొదలైన ఉదాహరణలు ఇవ్వగలుగుతారు.

## ఇచ్చిన అంశాన్ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం

1. భారత దేశంలోని హిమాలయాలు, ద్వీపకల్ప పీఠభూమి, గంగామైదానం, మొదలైన భౌగోళిక స్వరూపాలను గురించి, అల్ప ఉపాధి గూర్చి ఏమి అర్థం చేసుకున్నారూ చెప్తారు.
2. శీతోష్ణస్థితి, వాతావరణాలను ప్రభావితంచేసే ముఖ్యమైన అంశాల గురించి వ్యాఖ్యానిస్తారు.
3. భారతదేశ వాతావరనంపై శీతోష్ణస్థితి మార్పుల ప్రభావం ఏ విధంగా ఉంటుందో అని దానిపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తారు.
4. 317లోని సమాచార హక్కు చట్టంలోని అంశాలు చదివి దానిపై వ్యాఖ్యానిస్తారు.
5. 309 లోని ఆడవాళ్ళు ఏకమైతే అను అంశాన్ని చదివి దానిపై వ్యాఖ్యానిస్తారు.
6. రెండు అగ్ర రాజ్యాల మధ్య పోటీతో కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు ఏ విధంగా ప్రభావితమౌతాయో తమ సొంత మాటల్లో వ్యక్తీకరిష్తారు.
7. సరళీకృత ఆర్థిక విధానాన్ని చదివి దానిపై తన అభిప్రాయాన్ని చెప్తారు.
8. రాజ్యాంగంలో మౌలిక సూత్రాలు ఉంటాయి. అయితే ప్రజలు వ్యవస్థతో తలపడినప్పుడే సామాజిక మార్పు వస్తుంది.దీనితో మీరు ఏకీభవిస్తారా? అభిప్రాయం చెప్తారు.
9. 130వ పేజీలోని ప్రపంచీకరణ గురించి చదివి ఫలితాలు ఊహిస్తారు.

# సమాచార నైపుణ్యాలు.

1. వివిధ వర్గాల ప్రజలు, అభివృద్ధి లక్ష్యాలు పట్టిక చదివి దానిని పూర్తి చేస్తారు.
2. వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగాల వారీగా స్థూల జాతీయోత్పత్తి, విశ్లేషిస్తారు.
3. 45 పేజీలోని క్లిమోటోగ్రాఫ్ లను పరిశీలించి అట్లాసు సహాయంతో ఆ ప్రాంతాలు ఎక్కడ ఉన్నాయో విశ్లేషిస్తారు.
4. భారత దేశ జనాభా పెరుగుదల, వివిధ రాష్ట్రాలలో లింగ నిష్పత్తులను విశ్లేషిస్తారు.
5. ప్రజల వలసలను విశ్లేషిస్తారు.
6. వివిధ రాజకీయ పార్టీలు, ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తారు.

## సమకాలీన అంశాల పట్ల ప్రతిస్పందన:

1. సమాచార హక్కు చట్టం ప్రభుత్వ పనితీరు పర్యవేక్షణలపై ప్రశ్నిస్తారు.
2. భోపాల్ గ్యాస్ దుర్ఘటన మానవ తప్పిద విపత్తులపై  ప్రశ్నిస్తారు.
3. మన దేశంలో సామాజిక ఆర్థిక మార్పులు తీసుకురావటానికి సూచనలిస్తారు.
4. ప్రస్తుత ఎన్నికల విధానం గూర్చి ఫలితాలను గూర్చి ఊహిస్తారు.
5. ప్రపంచ యుద్దాల వల్ల నష్టాలను తెలుసుకొని నివారణకు సూచన లిస్తారు.
6. ఆధునిక కాలంలో ఏర్పడే పర్యావరణ సమస్యలకు కారణాలు ఊహిస్తారు.  పర్యావరణ సమస్యలకు కారణాలు సూచిస్తారు.
7. ప్రకృతి వైపరీత్యాలు గురించి ప్రశ్నిస్తారు.
8. ప్రపంచీకరణ భవిష్యత్తులో కూడా కొనసాగుతుంది. ఇప్పటి నుంచి ఇరవై ఏళ్ళలో ఎలా ఉంటుందో ఊహించి కారణాలను తెల్పుతారు.

## పట నైపుణ్యాలు

1. సామాజిక ఉద్యమాలు జరిగిన ప్రదేశాలను ప్రపంచ పటంలో గుర్తిస్తారు.
2. ప్రపంచ యుద్ధాలలో పాల్గొన్న దేశాలను ప్రపంచ పటంలో గుర్తిస్తారు.
3. పేజీ నెం.3 లోని భారత దేశ ప్రామాణిక రేఖాంశం పటాన్ని చదివి, విశ్లేషిస్తారు.
4. భారత దేశ పటంలో మైదానాలు, పీఠభూములు, పర్వతాలకు రంగులను గుర్తిస్తారు.
5. పేజీ నెం. 23లో మానవాభి వృద్ది  తీరు తెన్నులను పటం చూసి విశ్లేషిస్తాడు.
6. భారత దేశ పటం ఆధారంగా నదులు, నీటి వనరులు సగటు ఉష్ణోగ్రత ప్రాంతాలను గుర్తిస్తారు.
7. పేజీ నెం. 71 ప్రపంచ పటం ఆధారంగా మిగిలిన పటాలకు దానికి ఉన్న తేడాను విశ్లేషిస్తారు.

## ప్రశంస, సున్నితత్వం:

1. ప్రాథమిక హక్కుల గురించి వివరించి వాటిని పాటిస్తారు.
2. అడవుల, జంతువుల సంరక్షణకు చెందిన పోస్టర్లను తయారుచేస్తారు.
3. ప్రపంచీకరణ గూర్చి కరపత్రం తయారు చేస్తారు.
4. ప్రజలను చైతన్యం చేయడానికి కొన్ని నినాదాలు వ్రాస్తారు.



gurudeva.com_new

5. భూగర్భ జలాలు అందరికీ చెందిన వనరులు – నీటి పొదుపు గూర్చి పోస్టర్లు తయారు చేస్తారు.
6. వ్యవసాయ రంగంలో రైతు పాత్ర గురించి ప్రశంసిస్తారు.
7. ప్రమాదాలు జరిగినపుడు తమకు చేతనైన సహాయం చేస్తారు.

gurudeva.com_new

| నెల | పాఠము | పీరియడ్ల సంఖ్య | భోధనా వనరులు, సామాగ్రీ | నిర్వహించాల్సిన కార్యక్రమాలు |
|---|---|---|---|---|
| జూన్ | భౌగోళిక స్వరూపాలు –<br><br>అభివృద్ధి భావనలు | 8<br><br>4 | భారత దేశ పటం,<br>గ్లోబు నమూనా, ప్రపంచ పటం,<br>అట్లాసు, అంతర్జాలం,<br>ఇంటర్మీడియట్ అర్ధశాస్త్రం | ప్రకృతిని కాపాడుత, మ్రుతికా సంరక్షణ,<br>చెట్ల పెంపకం మొదలగు వాటిపై వక్తృత్వం,<br>పర్వతాల రకాల నమూనాల ప్రదర్శన |
| జూలై | అభివృద్ధి భావనలు<br>ఉత్పత్తి ఉపాధి<br>ప్రపంచ యుద్ధాల మధ్య<br>ప్రపంచం 1900-50 | 2<br>6<br><br>12 | ప్రపంచ పటం,<br>యూరప్ పటం,<br>ఇంటర్మీడి యట్ అర్ధశాస్త్రం<br>డిగ్రీ యూరోపియన్ చరిత్ర<br>పుస్తకము. | వివిధ వృత్తులకు సంభందించిన<br>చిత్రలేఖన పోటీలు.<br>ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం<br>వ్యాసరచన. |
| ఆగస్ట్ | ప్రపంచ యుద్ధాల మధ్య<br>ప్రపంచం 1900-50<br><br>భారత దేశ శీతోష్ణస్థితి | 10<br><br><br>12 | భారత దేశ పటం,<br>ప్రపంచ పటం ఇంటర్మీడి యట్<br>డిగ్రీ చరిత్ర పుస్తకాలు,<br>అట్లాసు. | ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం – సెమినార్<br><br><br>భారత శీతోష్ణస్థితి పై ఎల్ నినో ప్రభావం పై చర్చ. |
| సెప్టెంబర్ | భారతదేశ నదులు – నీటి<br>వనరులు<br>వలస పాలిత ప్రాంతాలలో<br>జాతి విముక్తి ఉద్యమాలు. | 10<br><br><br>12 | భారత దేశ పటం, ఆసియా<br>పటం,చరిత్ర పుస్తకములు,<br>అంతర్జాలం, అట్లాసు. | అడవుల సంరక్షణ, నీటి పొదుపు,జంతు సంరక్షణ<br>పై చర్చా కార్యక్రమాలు.<br>వలస ప్రాంతాల విముక్తి ఉద్యమాలపై క్విజ్. |
| అక్టోబర్ | భారతదేశ జాతీయోద్యమం | 8 | భారత దేశ పటం,అంతర్జాలం, | భారత జాతీయ నాయకుల జీవిత చరిత్రలు –<br>కదా కధనం. |

| | | | | |
|---|---|---|---|---|
| | దేశ విభజన, స్వారంత్ర్యం 1939-47 | 7 | భారత దేశ చరిత్రకు సంబందించిన డిగ్రీ పుస్తకాలు, అట్లాసు, జాతీయ నాయకుల జీవిత చరిత్రలు. | ప్రపంచ జనాభా దినోత్సవం – సెమినార్<br><br>స్వాతంత్ర ఉద్యమ ఘట్టాలకు సంబందించిన చిత్రాల సేకరణ, ప్రదర్శన. |
| నవంబర్ | ప్రజలు- నివాస ప్రాంతాలు<br>ప్రజలు- వలసలు.<br>రాంపురం గ్రామ ఆర్ధిక వ్యవస్థ<br>స్వతంత్ర భార రాజ్యాంగ నిర్మాణం. | 6<br>7<br>4<br><br>6 | ప్రపంచ పటం<br>ఆంధ్ర ప్రదేశ్ పటం<br>డిగ్రీ రాజనీతి శాస్త్ర పుస్తకములు<br>అంతర్జాలము<br>భారత రాజ్యాంగం పుస్తకము. | గృహ నమూనాలు విద్యార్థుల ప్రదర్శన.<br>రాయలసీమ గ్రామాలో ప్రజల వలసలపై సెమినార్.<br>తమ గ్రామ ఆర్ధిక వ్యవస్థ పై చర్చ.<br><br>స్వతంత్ర భారత దేశ రాజ్యాంగంపై క్విజ్ నిర్వహణ. |
| డిసెంబర్ | ప్రపంచీకరణ.<br>ఆహార భద్రత<br>స్వతంత్ర భారతదేశం<br>సమానత సుస్థిర అభివృద్ధి. | 3<br>3<br>6<br><br>4 | భారత జాతీయోద్యమ చరిత్రకు సంభందించిన డిగ్రీ పుస్తకము.<br>ఇంటర్మీడి యట్ అర్ధశాస్త్రము,<br>భారత దేశ పటము, ప్రపంచ పటము,<br>భారత రాజ్యంగ పుస్తకము. | ప్రపంచీకరణ, ఆహారభద్రత పై సెమినార్.<br>స్వతంత్ర భారతదేశం పై క్విజ్ నిర్వహణ. |
| జనవరి | రాజకీయ ధోరణుల ఆవిర్భావం.<br><br>ప్రపంచ యుద్ధాల తరువాత ప్రపంచం,భారతదేశం. | 7<br><br><br><br>7 | ప్రపంచ చరిత్ర పుస్తకం.<br>ప్రపంచ పటం<br>అంతర్జాలం<br>అట్లాసు. | వివిధ పార్టీల నినాదాలు,<br>ప్రపంచ యుద్ధాల తరువాత ప్రపంచం యొక్క స్థితి గూర్చి సాంస్కృతిక కార్యక్రమం. |
| ఫిబ్రవరి | సమకాలీన సామాజిక ఉద్యమాలు<br><br>పౌరులు ప్రభుత్వం | 8<br><br><br>5 | ప్రపంచ చరిత్ర ,పౌరశాశ్త్రం<br>ఇంటర్మీడి యట్ పుస్తకాలు,<br>విభిన్న రాజనీతి శాస్త్ర వేత్తల జీవిత చరిత్రలు. | ప్రభుత్వాల గూర్చి, పౌరుల భాద్యతలు గూర్చి విషయ నిపుణులచే ఉపన్యాసాలు. |

**వార్షిక ప్రణాళిక అమలుపై ఉపాధ్యాయుల ప్రతిస్పందన.** ( నెలకొక సారి వ్రాయాలి)

**ప్రధానోపాధ్యాయుని సలహాలు,సూచనలు** (నెలకొకసారి వ్రాయాలి)

gurudeva.com_new